

తుంగతుర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు

## అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు

తుంగతుర్తి, నవంబర్ 27 : తుంగతుర్తి నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదేండ్లలో సుమారు రూ.3 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌దేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు తూర్పు గూడెం, గానుగుబండ, వెంపటి, అన్నారం, కొత్త గూడెం, వెలుగుపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు విని ప్రజలు మోసపోవద్దని ఈ నెల 30న కారు గుర్తుపై ఓటు వేసి మూడోసారి కిశోర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రాంచంద్రారెడ్డి, తునికి సాయిలు, తునికి లక్ష్మి, గోపగాని రమేశ్ గౌడ్, గోపగాని శ్రీను, ఎల్లబోయిన భిక్షం, చెరుకు పరమేశ్వర్, కమల, రవికుమార్, శ్రీకాంత్, బొజ్జ కిరణ్ పాల్గొన్నారు.



అడ్డగూడూరు : డి.రేపాకలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల



నాగారం : మాచిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నూతనకల్ : టీక్యాతండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ నర్సింహానాయక్



అర్వపల్లి : సూర్యానాయక్‌తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# మోత్కూరుకు కాళేశ్వరం జలాలు తీసుకొస్తాం..

- బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుల బతుకులు ఆగమే
- మోత్కూరులో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం



తుంగతుర్తి : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

మోత్కూరు, నవంబర్ 27 : బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే కిశోర్ కుమార్ తెలిపారు. మిగిలిన ప్రగతిని పూర్తి చేయడానికి తనకు మరోసారి అవకాశం కల్పించి ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. సోమవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులు ఇచ్చి, కోలాటం ఆట పాటలతో అపూర్వం స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో తుంగతుర్తిని పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. 2014, 2018లో ప్రజల తిరస్కరణకు గురైన కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లోనే కనిపిస్తున్నట్లు చెప్పారు. పదేండ్లలో ఏ ఒక్క రోజు నియోజక వర్గం ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్ ఓట్ల ఎన్ని జిమ్మిక్కులు చేస్తుందో గమనించాలన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వరన్నారు. రైతు బంధును బంద్ చేస్తారని విమర్శించారు. బునాదిగాని కాల్వ అసంపూర్తి పనులను పూర్తి చేసి బస్వాపురం ప్రాజెక్ట్‌కు అనుసంధానం చేసి మోత్కూరు, అడ్డగూడూరుకు కాళేశ్వరం జలాలను తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీని ఏర్పాటు చేసుకుని జిల్లాలోనే అత్యధిక నిధులను మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మోత్కూరు-గుండాల బిక్కేరు వాగుపై నూతన వంతెన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు, పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంను మరింత అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం కావడం కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి తనకూ ఎమ్మెల్యే అవకాశం కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నియోజక వర్గం రాజకీయ పరిశీలకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీల అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, కల్యాణ్‌చక్రవర్తి, నార్మాక్స్ డైరెక్టర్ కల్వనాలక్ష్మీనర్సింహారెడ్డి, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్‌రెడ్డి, కెవ్వు కేక ఆర్టిస్ట్ కార్తీక్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో ఎమ్మెల్యే ప్రచారానికి హాజరైన భారీ జనం

### అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు

తుంగతుర్తి : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి అండగా ఉండేందుకు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్ల వెంకట్‌రాములు, తుంగతుర్తి గ్రామ వార్డు సభ్యురాలు మద్దెల సరిత, అన్నారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, మోత్కూరు మున్సిపల్ 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కందుకూరి నర్సయ్య, బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షుడు గజ్జెల్లి యాదగిరి, కందుకూరి సాయిలు, పందుల నరేశ్, కొంపెల్లి యశోబ్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా కో-ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రాంచంద్రారెడ్డి, చెరుకు పరమేశ్, తడకమళ్ల రవి కుమార్, బొజ్జ కిరణ్, దుర్గయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలి

- రాష్ట్ర గౌడ సంఘం సమన్వయ కమిటీ ఉపాధ్యక్షుడు యాదగిరిగౌడ్

ఆత్మకూర్.ఎస్, నవంబర్ 27 : ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం సమన్వయ కమిటీ ఉపాధ్యక్షుడు రాచకొండ యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. గీత కార్మికులంతా మంత్రి జగదీశ్‌రెడ్డికి మద్దతుగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో కక్కిరేణి సత్యనారాయణగౌడ్, అబ్బగాని భిక్షం, గునగంటి రాంబాబు, మండాది గోవర్ధన్, కసగాని బ్రహ్మం, జిలకత్తుల సోమయ్య, గునిగంటి భిక్షం, గునిగంటి మల్సూర్, వెంకట్‌రాములు, అంజి పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపును ఏ శక్తీ ఆపలేదు

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవిబాబు

పెన్‌పహాడ్, నవంబర్ 27 : మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపును ఏ శక్తి ఆపలేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అనుములపురి రవిబాబు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో వేర్వేరుగా కుల సంఘాల నాయకులతో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్, మాల మహానాడు కుల సంఘాల సంపూర్ణ మద్దతు మంత్రికి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కట్ట సైదులు, తుమ్మకొమ్మ విజయ్, సంజయ్, వల్దాసు శంకర్, కత్తి ఉపేందర్, చార్లెస్, మాధవి, సరోజ, జానకమ్మ, హనుమంతు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రామచందర్‌గౌడ్

## మహిళా కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక

బొడ్రాయిబజార్, నవంబర్ 27 : డిసెంబర్ 4 నుంచి 6 వరకు నిజామాబాద్ జిల్లా బుసపూర్‌లో జరిగే 70వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళా కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా మహిళా కబడ్డీ జట్టును సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంపిక చేశారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు సెలక్షన్స్ నిర్వహించారు. సెలక్షన్స్‌కు జిల్లా వ్యాప్తంగా 60 మంది క్రీడాకారిణులు పాల్గొనగా పి.కృష్ణవేణి, టి.శృతి, జి.శ్రీజ, ఎస్.గోపిచంద్రిక, ఆర్.రాధా, కె.మాధవి, తేజశ్రీ, సీహెచ్.సంధ్య, జి.నవ్య, కె.అనూష, ఎం.అనుష, స్టాండ్‌బైలో కె.సమీరా, చైతన్య జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశ్, శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, యాకన్న, రాములు, సునీల్‌కుమార్, తురక రమేశ్‌బాబు, ఎం.నాగిరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, ప్రదీప్, ఎం.సైదులు, జానీ, కె.వీరస్వామి పాల్గొన్నారు.